కోనరావుపేట: నిమ్మపల్లి గ్రామంలో చల్మెడకు మద్దతుగా ఓటును అభ్యర్థిస్తున్న నేతలు

రుద్రంగిలో చల్మెడకు మద్దతుగా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, నాయకులు

వేములవాడ పట్టణంలోని 6వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు శేఖర్, శ్రీనివాస్

ఊరూరా కారు జోరు..

వేములవాడ: పట్టణంలోని 12 వార్డు కోరుట్ల బస్టాండ్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, నాయకులు

- గడగడపకూ వెళ్తూ.. ఆప్యాయంగా పలుకరిస్తూ..
- చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం

కోనరావుపేట, అక్టోబర్ 27: మండలంలోని నిమ్మపల్లి, రామన్నపేట, ధర్మారం, నిజామాబాద్, మర్తనపేట గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా స్థానిక నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు గడగడపకూ తిరుగుతూ ఆప్యా యంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటును అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను, మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. జై కేసీఆర్, జై చల్మెడ అంటూ నినాదిస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవ య్య, రైతుబంధు సమితి కమిటీ మండలాధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్, సంతోష్, వంశీ కృష్ణారావు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నేతలు నాగిరెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్, గ్రామాశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

• వేములవాడ లో..

వేములవాడ, అక్టోబర్ 27: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపు ఖాయమైనట్లేనని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు స్పష్టం చేశారు. వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని 6వ, 14వ వార్డులో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కొట్లాడి తెచ్చిన నాయకుడు సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వేములవాడను మరింత అభివృద్ధి చేసేందుకు కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ను భారీ మెజార్టీతో గెలిపించుకుం దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బింగి మహేశ్, నిమ్మ శెట్టి విజయ్, ఇప్పపూల అజయ్, నాయకులు నీలం శేఖర్, గన్నమనేని రామారావు, వాసాల శ్రీనివాస్ ఉన్నారు.

• వేములవాడరూరల్ మండలంలో..

వేములవాడ రూరల్, అక్టోబర్ 27 :మండలంలోని తుర్కాషిపల్లి, అచ్చనపల్లితో పాటు మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి పరిధిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, అలాగే వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనర్సింహారావును అధిక మోజార్టీ గెలపించాలని ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వంను అధికారంలో తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షేక్ పాషా, నీలం శేఖర్, జడల చిన్నశ్రీనివాస్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

• రుద్రంగిలో..

రుద్రంగి, అక్టోబర్ 27: గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాంలు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో నాయకులతో కలిసి వారు చల్మెడకు మద్దతుగా ఇంటింటి ప్రచా రం నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ ఫథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహరావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహే, కేసీరెడ్డి నర్సరెడ్డి, దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనం దం, బండారి నర్సయ్య, మరిగడ్డ సతీశ్, కొడగంటి శ్యామ్, దయ్యాల నారాయణ, పాల నర్సయ్య, వెంగల మల్లేశంలతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన నీరా'జనం'

- వేములవాడ , చందుర్తిలో చల్మెడ ఇంటింటా ప్రచారం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు

వేములవాడ, అక్టోబర్ 27: బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారాన్ని జోరు పెంచగా ప్రజలు నీరాజనం పలికారు. శుక్రవారం చందుర్తి మండలంలోని ఎనుగంటి, బండపల్లి, మర్రిగడ్డ, మూడపల్లి, గోస్కులపల్లె, తిమ్మాపూర్ గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి లతో కలిసి ప్రచారం చేశారు. గ్రామాల్లో మహిళలు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడమే కాకుండా మీ వెంటే మేము అంటూ భారీగా తరలివచ్చి జన జాతరను తలపించే విధంగా ర్యాలీలు కొనసా గాయి. వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ లో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవితో కలిసి ఇంటింటా ప్రచారంలో భాగంగా దుకాణాలు తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలి పించాలని ఓటును అభ్యర్థించారు. 12వ వార్డు నాయకులు తీగల వెంక టేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న అనంతరం ఎస్ఆర్ఆర్ గార్డెన్‌లో జరిగిన సభకు హాజరుకాగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఐదేళ్లలో చేయబోయే అభివృద్ధి పనులు అందించబోయే సంక్షేమ పథకాలను వారు వివరించారు.



తుర్కాషిపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ పట్టణంలోని 14వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బింగి మహేశ్

నాంపెల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంగమ్మకు ఘన నివాళి

- కుటుంబసభ్యులను ఓదార్చిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

ఊరుతండాలో గుగులోత్ మంగమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వినోద్‌కుమార్

కోనరావుపేట, అక్టోబర్ 27: మండలంలోని ఊరుతండాలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పర్యటించారు. తన వ్యక్తి సహాయకుడు వినోద్‌నాయక్ నానమ్మ గుగులోత్ మంగమ్మ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగమ్మ చిత్రపటానికి పూలలు వేసి నివాళుర్పించారు. మృతిపై ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మార్కెఫెడ్ డైరెక్టర్ నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్ రాములునాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు రాఘవరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు ముప్పం జీవనగౌడ్, మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు కరాటేలో రాణించాలి

వేములవాడ టౌన్, అక్టోబర్ 27: విద్యార్థులు కరాటేలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా యువజన క్రీడల అధికారి రాముధాన్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జిల్లా స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మూడు నెలలపాటు ఉచిత కరాటే తరగతులు ప్రారంభిస్తామని విద్యార్థినులు ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల జిల్లా కార్యదర్శి ప్రభాకర్, జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంఏ మన్నాన్, కోశాధికారి మంగళగిరి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు రాచకొండ విజయ్,కూరగాయల శ్రీనివాస్,అవధూత రజనీకాంత్, కుంగ్‌ఫూ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ళ శ్రీధర్,మాస్టర్స్ రాజు, కావ్య పాల్గొన్నారు.

కరాటే పోటీలో తలపడుతున్న విద్యార్థినులు